విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సమరయోధుల త్యాగలే స్ఫూర్తి

విశాలాంధ్ర-కూచిపూడి: స్వాతంత్ర సమరయోధులు, సైనికుల త్యాగాలతో ఏర్పడిన స్వేచ్ఛగా తిరగ కలుగుతున్నామని పెదముత్తేవి గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న పేర్కొన్నారు. మండలం పెదముత్తేవి గ్రామంలో నా భూమి.. నా దేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి వీ నరసింహారావు పర్యవేక్షించారు. మొవ్వ మండలములో పెదముత్తేవి గ్రామం తో పాటు నిడుమోలు, మొవ్వపాలెం, కాజ గ్రామాలలో నా భూమి నా దేశం కార్యక్రమాలు నిర్వహించారు. పంచప్రాణ ప్రతిజ్ఞ నిర్వహించి మొక్కలను నాటి పెద్దలను సత్కరించారు. ఆయా గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంగడాల పుట్టినరోజు

విశాలాంధ్ర-గుడివాడ: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ పార్టీ అభివృద్ధితో పాటు అనేక సేవా కార్యక్రమలు నిర్వహించడం అభినందనీయమని బీజేపీ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో అంగడాల సతీష్ 53వ జన్మదినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. బీజేపీ మహిళా రాష్ట్ర నాయకురాలు శనంకాయల లీలా కుమారి, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లపర్ల వెంకటేశ్వరరావు, పట్టణాధ్యక్షుడు యర్రబోతు అర్జున్, నాయకులు పేరం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో కేకేఆర్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ: ఇటీవల విశాఖపట్నంలో సర్వణ భారతీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర 21వ స్టేట్‌లేవల్ కరాటే చాంపియన్‌షిప్‌లో గుడివాడ డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ విద్యార్థి 13 స॥రాల బాలుర వ్యక్తిగతకుమితే విభాగంలో బి.జశ్వంత్ తృతీయ స్థానంలో నిలిచి సౌత్ ఇండియా పోటీలకు అర్హత సాధించడం అభినందనీయమాని ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు అన్నారు. శుక్రవారం కెకెఆర్ గౌతమ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని అభినందించే సభను ఏర్పాటు చేసి పోటీలో గెలుపొందిన జశ్వంత్‌కు పూలమాలలతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసనదీక్ష జయప్రదం చేయాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-కూచిపూడి: మచిలీపట్నంలోని ధర్నా చౌక్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం 12 గంటల పాటు జరిగే నిరసన దీక్షకు ఉపాధ్యాయులు అందరూ హాజరు కావాల్సిందిగా ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి కొణతం మాధవరావు పిలుపునిచ్చారు. ఆయన మొవ్వ మండలంలోని నిడుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్, ఎంపీయూపీ (ఉర్దు) పాఠశాలల్లోని ఉపాధ్యాయులను శుక్రవారం ఆహ్వానించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఆ యూనియన్ నాయకులు ఎం వి శ్రీనివాసులు, అర్జా రాజేంద్రప్రసాద్, జన్ను జగన్ శ్రీనివాస్,పిగోపాలకృష్ణ, బి రజిత పాల్గొన్నారు.

రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి: ప్రమాదంగా తయారైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా శుక్రవారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ ఆర్.సి.యం చర్చి సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు మీద కొద్దిసేపు ఈ విషయమై నిరసన తెలిపారు. గుడివాడ నుండి విజయవాడ రోడ్డు అత్యంత ప్రమాదకరంగా తయారైందని వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడానికి వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మునిముక్కు రాంబాబు, లీగల్ విభాగం అధ్యక్షుడు గొరిపర్తి రవి కుమార్, పార్లమెంటు నియోజక వర్గ ఎస్సీ విభాగం నాయకుడు కలపాల కిషోర్, నియోజకవర్గ నాయకులు దగాని లెనిన్, కూచిపూడి సుబ్బయ్య, మండల, గ్రామ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల బస్‌పాస్‌లకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సు పాసులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న విషయమై ఒక్కొక్క విద్యార్థికి రూ 50 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించే నిమిత్తం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ తన సొంత నిధులు వెచ్చించి 120 మందికి రూ 6వేలు అందజేసినట్టు తెలిపారు. పాఠశాల కమిటీ చైర్మన్ కే ఇందిరా, గుడివాడ ఆర్టీసీ డిపో సిబ్బంది ఎం మదన్ మోహన్ రావు, ఎల్ బసవయ్య, ఉపాధ్యాయులు పి సత్యనారాయణ, ఎస్ కరుణకుమార్, వి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై హెచ్ఎం రావెళ్ల మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే ఉచిత బస్ పాసులు సక్రమంగా ఉపయోగించుకుని పాఠశాలకు వచ్చి ఉత్తమ విద్యార్థిగా పేరు తెచ్చే విధంగా విద్యను అభ్యసించాలని ఆయన వివరించారు.

స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు దాఖలు చేయించాలని ఆయా పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులు చేరాయి. ఈ విషయాన్ని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు ఎంఎస్ సాయికుమార్ శుక్రవారం తెలిపారు. ఈ స్కాలర్షిప్ కోసం ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 16 లోపు దరఖాస్తు దాఖలు చేసుకోవాలని, వెబెసైట్ ఓపెన్ అయిందని విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వివరించారు. డిసెంబరు 3న జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ ప్రధాన కేంద్రాల్లోని ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు 8వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులని చేశారు. ఈ పరీక్షలు రాయటానికి జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత, ఎయిడెడ్, ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్హులుగా నోటిఫికేషన్‌లో వివరించారు. దీనికి కుటుంబ వార్షిక ఆదాయంరూ.3.50 లక్షల లోపు వారే అర్హులన్నారు. అదేవిధంగా జనరల్, బీసీ విద్యార్థులకు పరీక్ష ఫీజు రూ.100 కాగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50 అని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

మోదీని గద్దెదించడమే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడం, మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న కేంద్రంలోని మోదీ ప్రభుతాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ శ్రేణులు పని చేయాలని ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మూలి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కృష్ణాజిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లింగం ఫిలిప్ అధ్యక్షతన విజయవాడ దాసరి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు ఉద్యోగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశానంటుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగంలోని ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయరాదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ప్రభుత్వమే కట్టాలని కోరారు. ఏఐటీయూసీ కృష్ణాజిల్లా నాయకులు టీ తాతయ్య మాట్లాడుతూ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల మహాసభలను త్వరలో నిర్వహించాలని కోరారు. ఈ సభలో మచిలీపట్నం ఉపాధ్యక్షుడు ఓఎల్ రావు, గుడివాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి ప్రకాష్, రాష్ట్ర చేతి వృత్తులు సంఘం నాయకులు మున్నంగి నరసింహారావు, తాడిగడప బీఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జోజిబాబు, రవి నియోజవర్గ కన్వీనర్ వీ బుజ్జి పాల్గొన్నారు.

జిల్లాలోని యువతను ఓటర్లుగా చేర్పించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున ఓటర్లుగా చేర్పించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ వో యం వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ఎన్నికల అధికారులు, క్షేత్రాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ, భూముల రీ సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువతి యువకులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తప్పనిసరిగా ఓటర్లుగా చేర్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా జిల్లా విద్యాధికారి అన్ని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లతో, ఏఈఆర్వో లైన తహసీల్దారులతో సమన్వయం చేసుకొని పెద్ద ఎత్తున యువజనులను ఓటర్లుగా నమోదు చేసుకునేలా చైతన్యపరచాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ముగింపు గడువు సమీపిస్తున్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని 62 గ్రామాల్లో రెండో దశలో చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఈ నెలాఖరులోగా రీ సర్వే పూర్తి చేయాలన్నారు. బందరు, ఉయ్యూరు డివిజన్లలో రోవర్సు సరిగా వాడటం లేదని సరిహద్దురాళ్ళు వచ్చినప్పటికీ నాటడం లేదని దీంతో సరైన పురోగతి లేకుండా పోతుందన్నారు. ఇకపై అలసత్వం చూపితే ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ వారం రోజుల్లోగా సరైన పురోగతి సాధించాలని సూచించారు. 20 గ్రామాల్లో రీ సర్వే తో పాటు సరిహద్దు రాళ్లు నాటడం జరిగిందని, ఇంకా రీ సర్వే పూర్తయిన 14 గ్రామాల్లో సరిహద్దు రాళ్ళను నాటే కార్యక్రమాన్ని కూడా మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తహసిల్దార్లు పాల్గొన్నారు.

అధికార పార్టీకి తొత్తులా వ్యవహరిస్తున్న ఎస్ఐ

విశాలాంధ్ర-గుడివాడ: ప్రజల చేత ఎన్నుకున్న సర్పంచులకు విలువ లేకుండా వేరే గ్రామానికి చెందిన వ్యక్తులకు నందివాడ ఎస్ఐ వత్తాసు పాలకుతు అధికారపార్టీ ఏజెంట్లుగా వ్యవహరించడం బాధకరమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వెంకటరాఘవపురం(రామపురం) సర్పంచ్ కాకరాల సుభాష్‌చంద్రబోసు(సురేష్)తో కలసి అయన విలేకర్లుతో మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డి పరిపాలనలో సర్పంచులకు అందవలసిన నిధులను వేరే వేరు ఖాతాల ద్వార డబ్బును డ్రా చేసి పంచాయితీలను నిర్వీరం చేస్తునరన్నారు. నందవాడ మండలంలోని రామపురంలో స్సరంచ్ కాకర్ల సురేష్ అధ్వర్యంలో రైతుల వితరణతో జరుగుతున్న స్మశాన వాటికి పనుల విషయంలో వైసీపికి చెందిన వేరే గ్రామానికి చెందిన వ్యక్తి ఇరిగేషన్ సిబ్బందితో వచ్చి పనులు అందుకోవడం, అక్కడ ఉన్న చిన్నపాకను మేము తొలగించమంటున్నము అంటు అధికారులతో వచ్చి రైతులతో వాగివ్యాదం చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై సర్పంచ్ సురేష్ మా గ్రామంలో జరుగుతున్న పనులపై మీ పెత్తనం ఏమిటని ప్రశ్నిచడంతో అయనపై దాడికి తెగబడం జరిగిందన్నారు. ఈ విషయమై నందివాడ పోలీసు స్టేషన్లు ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన వారి కేసును తీసుకోకుండా ఎస్ఐ వేరే గ్రామం నుండి వచ్చిన వ్యక్తులకు సపోర్టు చేయడం బాధకరమన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేస్తామన్నారు. వెంటనే రామపురంలో వేరే గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి గ్రామస్తులకు అండగా నిలవలని చూచించారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, అట్లూరి హనుమశేఖర్, అట్లూరి లీలాశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సామాన్య వ్యక్తి అసాధారణమైన సేవలు

విశాలాంధ్ర-గన్నవరం: సామాన్యమైన వ్యక్తి కూడా అసాధారణమైన సేవలు చేయవచ్చని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ నిరూపించారని ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మైలవరపు కాశి అన్నారు. కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, దావాజిగూడెంలో హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మైలవరపు కాశి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్ర శిక్ష జె.ఎ.సి చైర్మన్ మైలవలపు కాశి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో వారు చదువుతున్న స్పందన మానసిక వికాస కేంద్రం గురించి చెబుతూ అక్కడ ఉపాధ్యాయులు ఎంతో ఓర్పుతో నేర్పుతున్న విద్యను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కరోనా క్లిష్టమైన పరిస్థితులలో ఈ సమాజానికి చాలా కష్టం వచ్చిందని గుర్తించి 65 రోజులు పాటుగా వేలాదిమందికి సేవలు చేసే ఘనత వెంకట్ కు దక్కుతుందని ఈ సందర్భంగా ప్రశంసలు తెలిపారు. అలాగే నిరంతరం దివ్యాంగులకు వితంతువులకు,విద్యార్థులకు,పేదలకు ఉండగా ఉంటున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను సమగ్ర శిక్ష జె.ఎ.సి రాష్ట్ర చైర్మన్ కాశి అభినందనలు తెలిపారు.

బీసీలకు అన్యాయం చేస్తున్న అధికారపార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-గుడివాడ : బీసీలను అణగతొక్కుతున్న ఏకైక పార్టీ వైసిపినే అని, టిటిడి చైర్మన్ పదవులకు ఇప్పటి వరకు రెడ్డి సామాజీక వర్గనికి పదవులను కట్టిబేడుతున్న జగన్ ప్రభుత్వానికి బిసిల సత్తా ఏంటో వచ్చే ఎన్నికల్లో చూపిస్తామాని టిడిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు నెరుసు కాశీ అన్నారు. శుక్రవారం స్థానిక కాకర్లవీధిలొని పాత సంతబజార్‌లోని సర్దార్ గౌతులచ్చులన్న విగ్రహం వద్ద బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు కాశీ అధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణిలతో కలసి కాశీ మాట్లాడుతూ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అదేశాల మేరకు నిరసన కార్యక్రమాని నిర్వహిస్తునట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన టిటిడి పాలకమండలి చైర్మన్ పదవికి బీసీని నియమిస్తానని చెప్పి జగన్‌మోహనరెడ్డి మోసం చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడు పర్యాయంలో కూడా రెడ్డి సామాజికవర్గానికి టిటిడి పదవి కట్టబెట్టారన్నారు. టిడిపి హయాంలో టిటిడి చైర్మన్లుగా బీసీలకు అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు బిసిలు ఏపుడు రుణపడి ఉంటారన్నారు. 50 శాతం ఉన్న బీసీ వర్గాలకు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు.

వచ్చే ఎన్నికల్లో బిసిల సత్తాను వైసీపికి చూపిస్తామాని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు అంగడాల శ్రీనివాసరావు, నాయకులు రామదేణు వేణు, డా॥ యర్లగడ్డ ప్రసాద్, మజ్జాడ నాగరాజు, కుందేటి ప్రసాద్, సిహెచ్ దామోదర్, దేవేంద్రుడు, గోపాలకృష్ణ, లోయ విజయ్, గొరిపర్తి నరేష్, కర్నాటి వెంకటేష్, ముప్పా మణికంఠ, లోయ గిరిధర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

గోదాము పనులకు మోక్షమెప్పుడు? వర్ల

విశాలాంధ్ర-కూచిపూడి: రైతులకు అండగా నిలిచే పనులంటే ఈ ప్రభుత్వానికిమాచెడ్డ చిరాకుగా అన్నట్లుందని టిడిపి నాయకులు విమర్శించారు. రెండు సంవత్సరాల క్రితం మొవ్వమండలం అయ్యంకి గ్రామంలో శంకుస్థాపన చేసిన గోదాము ప్రాంగణాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా శుక్రవారం ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. రోజులు గడుస్తున్నా పనులెందుకు ముందుకు సాగడం లేదో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సమాధానం చెప్పాలని, పేర్కొంటూ ఆయన అశ్రద్ధ మూలంగాగోదాము పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయన్నారు. ఇదేనా అభివృద్ధి పనులపై, రైతుల సమస్యలపై ఉన్న చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పాలనలో ఎన్ని వార్షికోత్సవాలు పూర్తైనా.. రైతులకు ఒరిగేదేమీ లేదు. శంకుస్థాపనలు తప్ప పనులు పూర్తి చేయలేనందుకు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సిగ్గుపడాలన్నారు. రైతులకు జరిగే మేలుకంటే.. తన అవినీతి సొమ్ము పెంచుకోవడంపైనే ఎమ్మెల్యేకి ఎక్కువ శ్రద్ధని, అందుకే ఎమ్మెల్యేకి సవాల్ చేసి చెబుతున్నాం.. నీవు గత నాలుగేళ్లుగా చేసిన ప్రతి అవినీతిని బయట పెడతానని అలాగే మేం అధికారంలోకి వచ్చాక నీవు చేతులెత్తేసిన ప్రతి పనినీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు బాసటగా నిలుస్తామ న్నారు. గోదాముకు శంకుస్థాపన చేసి రెండేళ్లు పూర్తయినా నేటికీ పనులు పూర్తవకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే అనిల్ కుమార్ పనితీరును ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, మండల కార్యదర్శి తులసి దాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటీ వెంకటేశ్వరరావు, రాజులపాటి పెద్ద మస్తాన్, మోపిదేవి ప్రసాద్, బొల్లా వెంకటేశ్వరరావు, యం. నాగరాజు, రాజులపాటి స్వామి,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకన్న మృతి టీడీపీకి తీరని లోటు

విశాలాంధ్ర-పెడన: రాష్ట్ర కార్యదర్శి, ఆల్ ఇండియా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ కన్వీనర్ అత్యంత ఆప్తులు అయిన బొల్లా వెంకన్న హఠాన్మరణం అత్యంత బాధాకరం వారి మృతి టీడీపీకి తీరని లోటని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. నిత్యం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసే వారని వెంకన్న అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి తెలియజేస్తూ. వెంకన్నకి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

హనుమంతపురంలో 'నా భూమి... నాదేశం'

విశాలాంధ్ర-పమిడిముక్కల: హనుమంతపురంలో 'నా భూమి-నా దేశం' శిలాఫలకాన్ని ఎంపీడీఓ విఠల్‌పాల్ శుక్రవారం ఆవిష్కరించారు. అజాదికా అమృ తోత్సవ్ వేడుకలో భాగంగా ఈనెల 15 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. నేల తల్లి వందనం వీరులకు వందనం మంటూ మొక్కలు నాటారు. అనంతరం పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వర రావు, కార్యదర్శి కె.కృష్ణ కుమారి, వీఆర్వో శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-గన్నవరం: విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ వర్క్ నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి 11:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం మొత్తం ప్రాంతం, మర్లపాలెం, చిన్నఅవుటపల్లి, దావాజీగూడెం, అల్లాపురం, దుర్గాపురం, బీబీ గూడెం, గొల్లనపల్లి, చిక్కవరం ఇండస్ట్రీస్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు. గృహ, వ్యాపార, వ్యవసాయ, పరిశ్రమ వినియోగదారులు సహకరించగలరని వారు కోరారు.

కళకళలాడుతున్న పొలాలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఈఏడాది ఖరీఫ్ సీజన్లో గత నెలలో కురిసిన వర్షాలకు ముందు నాట్లు వేసిన పొలాల్లో అధిక శాతం దుబ్బు చేసి నల్లమూనకి తిరిగి కళకళలాడు తున్నాయి. ఇదే సమయంలో పల్లపుప్రాంతాలలో నీట మునిగిన వరి పైరు ఇప్పుడిప్పుడే కోలుకొంటుండగా మరి కొన్ని పొలాలలో తిరిగి నాటువేసుకోవాల్సిన పరిస్థితి సంభవించింది. మండలంలోని 28 వేల ఎకరాలలో ఈ ఏడాది వరి సాగు అవుతుండగా వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం గత నెలలో కురిసిన వర్షానికి 50 శాతం వరి నాట్లు పూర్తయినాయి. వాటిలోనే మాగాణి మెరక పొలాలలో ఇంచుమించుగా మూడువేల ఎకరాలలో వరి పైరు పరిస్థితి నల్లమూనకు తిరిగిదుబ్బు చేతలో ఉన్నాయి. మిగిలిన పొలాలలో వరిపై అధికారులు సూచించిన మోతాదు ప్రకారం యూరియా, పొటాషు కలిపి చల్లుకొంటున్నారు. దుబ్బు చేసిన పొలాల్లో వరి ఇంచుమించుగామోకాలు ఎత్తు పెరిగింది. ఇదే పరిస్థితి వెద సాగు చేసిన పొలాల్లో కూడా కొన్నిటిలో కనబడుతోంది. ఇలా ఉండగా రోడ్డు మూడు రోజుల నుంచి వాతావరణంలో ఏర్పడిన మార్పులు పైరుకు అనుకూలంగా మారినట్టు రైతుల సమాచారం

విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి: స్వాతంత్ర్య సమరయోధుల ఖ్యాతిని చాటిచెప్పేలా విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందింప చేయాలని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి జే స్వర్ణభారతి అన్నారు. నాభూమి - నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ములపర్రు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి ఎన్ఆర్ఈజిఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వతంత్ర్య సమర యోధుల స్మారక శిలాఫలకాలు ఎంపీడీఓ జె స్వర్ణభారతి అవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. మండల ఉపాధ్యక్షులు ఒడిమె చిన్నరిబాబు, గ్రామ సర్పంచి బొడ్డు మంగమ్మ, వైసీపీ మండల పార్టీ కన్వీనర్ మలిశెట్టి రాజబాబు, ఉపాధ్యాయులు, సచివాలయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-మచిలీపట్నం: అఖిల పక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే గగన్ తెలిపారు. శుక్రవారం మోదుమూడి శ్రీహరి రావు భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులు తొమ్మిదేళ్లుగా అనేక విధాలుగా పోరాటాలు చేస్తున్నామని, ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విన్నవించినా ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు, ధర్నాలు, నిరాహార దీక్షలు చేయడంతో పాటు అనేక పర్యాయాలు ప్రజా ప్రతినిధులతో పాటు, ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో ఈశ్వర్ రెసిడెన్సులో ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, బందరు ఎమ్మెల్యే, మాజీమంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, మేయర్ మోకా వెంకటేశ్వర్లమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్లు మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, షేక్. సిలార్ దాదా, జనసేన పార్టీ బందరు ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన నగర కార్యదర్శి గడ్డం రాజు, బీజేపీ రాష్ట్ర నాయకులు పంతం గజేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకుల అబ్దుల్ మతిన్, నల్లబ్రోలు కుమారి, సీపీఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి తాడిపర్తి తాతయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వైవీఎల్ నరసింహారావు, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, లింగం ఫిలిఫ్, బీ రవికుమార్, బీ మామిళ్లమ్మ, ఎండి అబ్బుఆన్సర్ పాల్గొన్నారు.

లోక్అదాలత్‌పై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి: వచ్చేనెలలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షుడు సుధాకర్‌రావు అన్నారు. బంటుమిల్లి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పోలీస్ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారితో దీనిపై సుధాకర్ రావు సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాళ్ల సోమశేఖర్, కార్యదర్శి కె నాగాంజనేయులు, న్యాయవాదులు పళ్లెం వెంకటేశ్వర రావు, పులి పవన్ కుమార్, సుధాబత్తుల సురేష్, ఎం మోజేష్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖధీకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-గన్నవరం: గన్నవరం మండలం ముస్తాబాద, బుద్ధవరం, అజ్జంపూడి, సూరంపల్లి గ్రామాల్లో మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహించి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. మత్స్య సహకార జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల సురేష్ మాట్లాడుతూ నూతన అధ్యక్షులను కమిటీ సభ్యులను అభినందించి, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మత్స్య సహకార సంఘం ద్వారా పలు అభివృద్ధి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మత్స్య శాఖ జిల్లా అధికారి, ఎఫ్‌డీఓలు, జిల్లా డెలప్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

LAND FOR SALE

Valuable Lands are available in Remali and Mallavalli Villages, Krishna District.

Remali :1.91 Acr.; 1.91 Acr. ; 7.72 Acr.; 7.72 Acr.; 4.71 Acr.; **Mallavalli :** 1.91 Acr.; 1.00 Acr.; 1.00 Acr.; 4.04 Acr.; 8.76 Acr.; 8.76 Acr.; 1.93 Acr.; 7.91 Acr.

Interested Buyer may Contact: 9848056570 and submit their Quotation to Email:- excellentproperties77@gmail.com

రాష్ట్రాన్ని కాపాడండి.. దేశాన్ని రక్షించండి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక)/రెడ్డిగూడెం/నందిగామ: రాష్ట్రాన్ని కాపాడండి.. దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఈనెల 24న జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. రెడ్డిగూడెం ముదిరాజుల పేటలో జరిగిన భూపోరాటాల సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 24న ఉదయం 10 గంటలకు ఏలూరు జిల్లా నూజివీడు నుంచి ఎన్టీఆర్‌జిల్లా రెడ్డి గూడెం మండలం మిట్టగూడెంలో ప్రవేశిస్తుందని, అక్కడ ఘన స్వాగతం పలికిన అనంతరం రెడ్డిగూడెం సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. సీపీఐ, వ్యవసాయ శాఖ సంఘం, భూపోరాటాల నాయకులు, బొడపాటి చంటి, నమ్మిక శ్రీనివాసరావు, నమ్మిక ఆంజనేయులు చిట్టేటిశేషుబాబు, నమ్మిక వెంకటేశ్వర రావు, మాకాని కోటేశ్వరరావు, నమ్మక వెంకటేశ్వరరావు, మర్రి బోయిన కొండ, చిట్టేటి సత్యనారాయణ, తదితరులతో పాటు ముదిరాజుల పేట భూపోరాటకులు పాల్గొన్నారు.

నందిగామ సీపీఐ కార్యా లయంలో జరిగిన జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల సీపీఐ ముఖ్య నేతల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఈనెల 17 విశాఖపట్నం నుండి బయలుదేరి, సెప్టెంబరు 8 తిరుపతి వరకు సీపీఐ బస్సు యాత్ర జయప్రదం చేయాలని నందిగామ, జగ్గయ్యపేటలో ప్రచార జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 24న విజయవాడలో బహిరంగ సభకు భారీ స్థాయిలో చలో విజయవాడని విజయవంతం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, నందిగామ నియోజక వర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, సీనియర్ నాయకులు వల్లం కొండ బ్రహ్మం, చందర్లపాడు కార్యదర్శి ఖాసిం, జగ్గయ్యపేట సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, ఏఐటీయూసీ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, జానీ, అసదుల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నగరంలోని కృష్ణలంక చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణా రెడ్డి భవన్‌లో జరిగిన 17, 18 డివిజన్ శాఖల విస్తృత సమావేశంలో నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశం మేడెబోయినన విజయరావు అధ్యక్షతన జరిగింది. కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ దేశసార్వభౌమత్వాన్ని, ప్రజా స్వామ్యాన్ని ఉల్లంఘిస్తూ సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై, ఈ నెల 24వ తేదీన జరుగనున్న బస్సు యాత్రలో 17, 18 డివిజన్ల నుండి స్కూటర్‌తో పాల్గొని నగర కూడలిలో బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఇందుకు చలసానినగర్‌లోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి జయప్రదం చేసి అనంతరం అదే రోజు సాయంత్రం 6 గం.లకు అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఇందుకు బాధ్యులందరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు, 17,18 డివిజన్‌ల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య, సీపీఐ 18వ డివిజన్ శాఖ కార్యదర్శి అంబడిపూడి మోహన్ కుమార్, సహాయ కార్యదర్శులు కూరాకుల స్టాలిన్, గుంజా క్రాంతి కుమార్, కోశాధికారి పాశం ఆంజనేయులు, స్థానిక సీనియర్ నాయకులు జెల్ది చిన్నారావు, గుంజా గోపాలం, 17వ డివిజన్ కోశాధికారి కుంభా దుర్గారావు, బ్రాంచి కమిటీ మెంబర్స్ 18వ డివిజన్ ఏఐవైఎఫ్ అధ్యక్షులు షేక్ నజీర్, నాయకులు వేముల శ్రీను, మహంకాళి జగన్నాథం, ఉస్తేల రాహేల్ బాబు, నడింపల్లి అచ్చిబాబు, తోట ప్రవీణ్ పాల్గొన్నారు.

పెనుగొలనులో 'నా భూమి-నా దేశం'

విశాలాంధ్ర-గంపలగూడెం: నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గంపలగూడెం మండలంలోని పెనుగొలను ,చింతల నర్వ, ఊటుకూరు, రాజవరం, లింగాల గ్రామాల్లో స్వాతంత్ర సమరంలో పాల్గొన్న అమరవీరుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. పెనుగొలను గ్రామంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గోగులమూడి. శ్రీలక్ష్మి., మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చి రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగేపు. లలిత, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెదురు. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి శిలాఫలకం ను జాతికి అంకితమిచ్చారు. తర్వాత ఆజాది కా అమృత మహోత్సవ ప్రతిజ్ఞ, మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామ వాలంటీర్లు గ్రామ నాయకులు పాల్గొన్నారు. రాజవరం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల .పిచ్చి రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్నుపాటి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నా భూమి నాదేశం నేల తల్లికి వందనం

విశాలాంధ్ర-ఏ కొండూరు: ఏ కొండూరు మండలం రామచంద్రపురం గ్రామంలో నా భూమి నాదేశం నేలతల్లికి నమస్కారం. వీరులకు వందనం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి పాఠశాల ఆవరణలో నిర్మించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కను నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబు సచివాలయ కార్యదర్శి ఎం నాగబాబు సచివాలయ సిబ్బంది ఎనర్జీఎస్ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

స్వామిత్ర సర్వే పై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-గంపలగూడెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు తాహాసిల్దార్ జి. బాలకృష్ణారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల .పిచ్చి రెడ్డి స్వామిత్వ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గంపలగూడెం మండలంలో కనుమూరు, అనుముల్లంక, వినగడప , గంపలగూడెం, చెన్నవరం, రాజవరం గ్రామాల్లో స్వామిత్వ సర్వే జరుగుచున్నది. ఈ సర్వే ద్వారా ప్రతి గృహ యజమాని యొక్క ఇంటి స్థలం సర్వే చేయబడును. సర్వేలో గృహం మరియు ఖాళీ స్థలములు సర్వే చేసి ప్రభుత్వం పట్టాలు అందిస్తుంది. గృహ యజమానులు అందరూ సర్వేకు సహకారం ఇవ్వవలసిందిగా కోరారు. సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్వేయర్లు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

15 వరకు మాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): ఈ నెల 11 నుంచి 15 వరకు మాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడం ఫెస్టివల్ ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఇక్కడ అద్భుతమైన ఆఫర్‌లను అందిస్తున్నామని, ఈ ఫెస్టివల్ ఆఫర్ అన్ని మ్యాక్స్ షోరూమ్స్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఎంపిక శ్రేణి పై ఒకటి కొంటే ఒకటి ఉచితంగా పొందే ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా రాయితీ ఆఫర్లు అందిస్తున్నామని వివరించారు.

కానిస్టేబుల్‌కు డీసీపీ సాయం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సహచరుడి కుమారుడి వైద్యానికి పోలీసులు సాయం చేశారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎ.ఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ కుమారుడి వైద్యానికి డీసీపీ అజిత వేజెండ్ల రూ.3.25లక్షలు చెక్కును అందజేశారు. ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ కుమారుడు భరద్వాజ్ కొంత కాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. చెన్నైలో చికిత్స తీసుకుంటున్నాడు. ఖర్చుతో కూడిన వైద్యం కాబట్టి పరిస్థితి తెలుసుకున్న సౌత్ ఏసీపీ డాక్టర్ రవి కిరణ్, పోలీసు అధికారులు, సిబ్బంది తన సహచరుడికి రూ.3.25లక్షలు సాయంగా అందజేశారు.

ట్రావెల్స్ ఏజెన్సీ నిర్వాహకుడిపై దాడి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ట్రావెల్స్ ఏజెన్సీ నిర్వాహకుడిపై దాడి జరిగింది. గుర్తుతెలియని నలుగురు యువకులు ట్రావెల్ ఏజెన్సీలో చొరబడి దాడికి తెగపడ్డారు. ఈ ఘటన శుక్రవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెనమలూరుకు చెందిన విష్ణువర్ధన్‌రావు(45) బందరురోడ్డు కంధారి హోటల్ సమీపంలో మై జర్నీ అనే ట్రావెల్స్ ఏజెన్సీ నిర్వహణ చేస్తున్నాడు. గుర్తుతెలియని నలుగురు యువకులు విష్ణువర్ధన్‌రావు కార్యాలయంలో చొరబడి మూకుమ్మడిగా దాడి చేశారు. కార్యాలయంలో ఉన్న వస్తువులను పగలకొట్టారు. ఈ దాడిలో గాయపడిన బాధితుడిని తోటి సహచరులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు మాచవరం పోలీసులు దాడి ఘటన దర్యాప్తు చేస్తున్నారు.

సున్నా వడ్డీతో డ్వాక్రా మహిళలకు చేయూత

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): వైఎస్సార్ సున్నా వడ్డీ ద్వారా డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయం అందించి జీవన ప్రమాణాలను మెరుగుపర్చి వారికి చేయూత నివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద 4వ విడత ఆర్థిక సహాయం చెక్కును స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగో విడత 36.810 గ్రూపులకు చెందిన 3,80,632 మంది మహిళలకు సున్నా వడ్డీ కింద రూ.52.16 కోట్లు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని మహిళలకు వడ్డీ భారం పడకుండా ప్రభుత్వమే వడ్డీని జమ చేస్తోందన్నారు. పేద మహిళలు స్వయంగా ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాలతో మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయంతో మహిళలు మార్కెట్‌లో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక ప్రయోజనం పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం.విష్ణువర్ధన్, వీ.శ్రీనివాసరావు, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ కే.శ్రీనివాసరావు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, సివిల్ సప్లై డైరెక్టర్ చంద్రశేఖర్, లిడ్‌క్యాప్ డైరెక్టర్ ఝాన్సీరాణి, దుర్గగుడి పాలక మండలి సభ్యులు మాదవికృష్ణ, కార్పొరేటర్ ఎస్.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల వ్యతిరేక విధానాలను విడనాడాలి

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తక్షణం ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని ఉద్యోగులకు తాము పూర్తిగా అండగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ బహుజనసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన (మిడిల్ లెవెల్ ఆఫీసర్స్ కమిటీ) యమ్.యల్ ఓ సిఫార్సుల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉద్యోగులలోని ప్రతికేడర్‌కు ఇచ్చే ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఎత్తివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ప్రమోషన్లు రిజర్వేషన్లు కోల్పోవడమేకాక చేస్తున్న ఉద్యోగాల్లో నుండి రివర్షన్ పొందే అవకాశం ఉందన్నారు. ఈ రాజ్యాంగ దిక్కరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన విధంగానే బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్ల రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్, నగర కన్వీనర్ మద్దిరాల వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీ కృష్ణప్రసాద్, అధికార ప్రతినిధి ఎల్.వందన కుమార్ పాల్గొన్నారు.

క్రీడలలో రాణిస్తే ఉన్నత విద్యలో రిజర్వేషన్లు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే ఉన్నత విద్యా ప్రవేశాలలో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి అన్నారు. సాఫ్ట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన ఇద్దరికీ ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చినట్లు తెలిపారు. ఎంతో మంది జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసిన ఫిజికల్ డైరెక్టర్ టీ శ్రీలత పదోన్నతిపై నున్నకు వచ్చారు. ఈ సందర్భంగా నున్న హైస్కూల్ లో విద్యార్థులకు కొత్తగా రెజ్లింగ్ ఆటను శుక్రవారం పరిచయం చేశారు. అనంతరం ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందిన సాఫ్ట్ బల్ క్రీడాకారులు తురకా దివ్య (నూజివీడు), లేళ్ల పూర్ణ శ్రీ (శ్రీకాకుళం) ను హెచ్ ఏం భూపాల్ రెడ్డి అభినందించారు. ఫస్ట్ ఇంచార్జి సూరపనేని రవి ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు విజయ వర్మ, శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థను మేనేజ్ చేయగలిగిన వ్యక్తి జగన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తి కలిగినది అటువంటి వ్యవస్థలను సైతం మానేజ్ చేయగలిగిన ఏకైక వ్యక్తి జగన్ అండ్ కో అని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం గాంధీనగర్లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబ్బులతో వ్యవస్థలను మానేజ్ చేయకలిగే ఏకైక వ్యక్తి జగన్ అన్నారు.వైసీ కుటుంబాన్ని నమ్మి సహకరించిన ఎంతో మంది ఐ.ఏ.యస్ లు జైలుపాలు అయ్యారన్నారు.రాబోయే రోజుల్లో మరికొంతమంది ఐ.ఏ.యస్,ఐ.పి.ఎస్ లు జైలుకు పోవడం ఖాయం అని జోస్యం చేప్పారు. శనివారం అన్ని రాజకీయపార్టీతో కలిపి పేదవాడికి 3 సెంట్స్, డబుల్ బెడ్ రూం ఫ్లాట్‌లు ఇవ్వాలని విజయవాడలో రౌండ్ టేబుల్ నిర్వహిస్తున్నాం అన్నారు. పార్టీ నాయకులు పరసా సురేష్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు డోర్ టు డోర్ వెరిఫికేషన్ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: పారదర్శక ఓటర్ జాబితా తయారీకి బూత్ లెవల్ అధికారులు (బీఎల్వో) సమగ్ర డోర్ టు డోర్ వెరిఫికేషన్ కీలకమని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. తూర్పు నియోజకవర్గంలోని గుణదల 3వ డివిజన్‌లోని క్రీస్తురాజుపురం బెత్లహెంనగర్‌లో శుక్రవారం బిఎల్వో యాప్ ద్వారా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలనను కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు లేదా చనిపోయిన ఓటర్ల తొలగింపు వంటి వాటికి ఫారం-6, 6ఏ, 7, 8 ఫారాలను అందించి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నగర పాలక సంస్థ అధికారులు, సూపర్వైజరి అధికారులు, బిఎల్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

నేడు విజయవాడలో 3కే మెగా రన్

విశాలాంధ్ర-విజయవాడ(స్పోర్ట్స్): దేశంలో ఆంధ్ర క్రికెట్ ప్రతిష్టను పెంచాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏసీఏ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో, ఆదివారం వైజాగ్ బీచ్ రోడ్‌లో 3కే మెగా రన్ నిర్వహించనున్నారు. విజయవాడలో నిర్వహించనున్న 3కే రన్‌లో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి, ముఖ్య అతిథిగా సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, ఏసీఏ జాయింట్ సెక్రటరీ ఏ.రాకేశ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉపాధ్యక్షులు జి.గంగరాజు, కేడీసీఏ అదహక్ కమిటీ చైర్మన్ టి.త్రినాథ్ రాజు, కన్వీనర్ ఎం. రవి శంకర్, ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఎన్.గీత, కే.వి.పురుషత్తం రవి, జితేంద్ర నాథ్ శర్మ, యువ మహిళా క్రికెటర్ శబనం తదితరులు పాల్గొంటారు. 13న ఉదయం వైజాగ్ లోని కాళీ మాతా టెంపుల్ జంక్షన్ (బీచ్ రోడ్) వద్ద నుంచి నిర్వహించనున్న మెగా 3కే రన్‌లో ఏసీఏ రాష్ట్ర అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి, అంతర్జాతీయ ప్లేయర్స్ కే.ఎస్.భరత్, హనుమ విహారి, ఎండి షబనంతో పాటు ఏసీఏ మెంబర్లు, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొంటారు.

కూలి రేట్లు పెంచకుంటే రాష్ట్రవ్యాప్తం ఉద్యమం

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలో వన్‌టౌనులో వివిధ కొట్లు నందు పనిచేయుచున్న ముఠా కార్మికులు కూలీ రేట్లు పెంచాలని కోరుతూ గత వారం రోజులుగా రకరకాలుగా అందోళనలు సాగిస్తున్నా యాజమానులు పటించుకోకపోవడం చాల విడ్డూరంగా ఉందని ఏఐటీయూసీ హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య అవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం వన్‌టౌన్‌లో వేలాది మంది ముఠా కార్మికులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, ముఖ్యంగా డీజలు,పెట్రోలు నిత్యవసర వస్తువులు, బియ్యం,ఉప్పు, పప్పులు, నూనెలు కూరగాయాలు పెరిగాయని తెలిపారు. విద్య, వైద్య ఖర్చులు భరించలేని విధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం కరెంటు బిల్లు చూసై గుండె పగిలిపోతుందని, ఇంటి అద్దెలు, ఇంటిపన్నులు, నీటిపన్నులు, చెత్త పన్ను కూడ పెరిగిందన్నారు. కష్టపడి పని చేసే హమాలీ కార్మికులకు ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచడం న్యాయమైన కోర్కె అన్నారు. ముఠా యూనియన్ నగర అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ గత నెల 28 తేదిన వ్యాపార వర్తక సంఘాలకు నోటిసులు ఇచ్చి తమకు కూలీరేట్లు పెంచాలని కోరి నేటికి 15 రోజులైనా యాజమాన్యాలు పట్టించుకోక పోవడం చాలా బాధకరం అన్నారు. నగర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ విజయవాడ వన్‌టౌన్‌లో వ్యాపార వర్గాల వారు ప్రతి రోజు వేల రూపాయాలు లాభాలు అర్జిస్తున్నారంటే దానిలో ముఠా కార్మికుల శ్రమ ఉందన్నారు. కార్మికులు శనివారం నుంచి సమ్మెను ఉధృతం చేయాలని పలుపునిచ్చారు. ఏఐటీయూసీ ముఠా కార్మిక సంఘం కార్యదర్శి వియ్యపు నాగేశ్వరరావు, కొట్టు రమణ, సీఐటీయూ నాయకులు సీతారాములు, కృష్టయ్య మేస్త్రీలు కార్మికులు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: కస్తూరిబాయిపేట ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి 10.00 గంటల వరకు, సూర్యారావుపేట సెక్షన్, జూబిలీ ఇండోర్ సబ్ స్టేషన్, 11 కేవీ శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపీసీపీడీసీయల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ టీవీ. సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూరిబాయిపేట పుష్పా హోటల్ ఏరియా, కాళేశ్వరావు రోడ్, ప్రకాశం రోడ్ లతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏరియా, పొగాకు బ్యారెన్ రోడ్, కస్తూరిబాయి పేట బెల్లపు శోభబాద్రి వీధి, రామనాథం వీధి, చలమల వారి వీధి ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

జగ్గయ్యపేటకు పాసింజర్ నడపండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన జగ్గయ్యపేటకు పాసింజర్ రైలు నడపాలంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను కేంద్రరైల్వే శాఖ మంత్రి అశ్విని శ్రీ వైష్ణవ్‌ను, రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి ద్వారా కలిసి శుక్రవారం పార్లమెంటు సెంట్రల్ హాల్ కమిటీలో వినతి పత్రం అందజేశారు. 30 ఏళ్లుగా జగ్గయ్యపేట గూడ్స్ రైల్వే స్టేషన్ నుంచి రైల్వే శాఖకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తోందన్నారు. ప్యాసింజర్ లైన్ ఉన్నప్పటికీ రైలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాసింజర్ రైలు ఏర్పాటు చేస్తే జగ్గయ్యపేట ప్రాంతం తో పాటు ఏపీ తెలంగాణ రాష్ట్రాలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ విషయంపై రైల్వే మంత్రి స్పందిస్తూ దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్‌లో ఆధునీకరిస్తున్నామని, అందులో భాగంగానే జగ్గయ్యపేటకు ప్యాసింజర్ రైలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నా రు. మంత్రిని కలిసి కలిసిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధి కర్రి వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగి ఆదర్శం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు నుండి మక్కపేట వెళ్లే రహదారిలో పడమర బజార్ డౌన్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలను దేవాదాయ శాఖ విశ్రాంత ఉద్యోగి నల్లూరి వెంకటేశ్వరరావు(సికో) తన సొంత ఖర్చులతో పూడ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. బుధవారం దేవాలయం వద్ద నుంచి తన ఇంటికి వెళ్తున్న సమయంలో ఒక ద్విచక్ర వాహనదారుడు గుంతలో పడి భార్యా పిల్లలు ప్రమాదానికి గురి కావడంతో చలించి పోయిన ఆయన తన సొంత ఖర్చులతో తానే స్వయంగా గుంతను పూడ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో నల్లూరిని గ్రామ ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు, పెనుగంచిప్రోలు మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

అంకమ్మ వెండి తాపడానికి విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలోని అంకమ్మ అమ్మ వారి వెండి తాపడంకు పెనుగంచిప్రోలు గ్రామా మరియు మండల వాస్తవ్యులు నూతలపాటి సత్యనారాయణ (సత్యం బాబు) సుధారాణి దంపతులు అంకమ్మ వారి వెండి తాపడము నిమిత్తం రూ10,100/- లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం చెన్న కేశవరావు వారి చేతుల మీదుగా అందజేసారు వారికీ ఆలయ అధికారులు వేద ఆశీర్వచనముచేసి ప్రసాదములు అందజేసారు. దేవస్థాన సహాయ కార్యనిర్వాహణాదికారి.ఎం. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మిక్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో సదస్సు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ సైన్స్ పేరిట అంతర్జాతీయ సదస్సు నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా దేశ నలుమూలల నుంచి 550 మంది రీసర్చ్ స్కాలర్స్ తమ పరిశోధన పత్రాలను పంపగా వారిలో 280 మంది అర్హత సాధించి శుక్రవారం వారి పరిశోధన పత్రాన్ని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి ఢిల్లీ రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యావేత్త డాక్టర్ డి. పి. కొఠారి విచ్చేసి యువత కు పరిశోధన ప్రయోజనాలను వివరించారు. కళాశాల సీఈవో డి పాండు రంగారావు, ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొగులూరులో నా భూమి నా దేశం

విశాలాంధ్ర-కంచికచర్ల: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంను మండలంలోని మొగులూరు సచివాలయం వద్ద శుక్రవారం జరిగింది. మండల పరిషత్తు ఉపాధ్యక్షులు బండి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది. ఎంపీడీవో బాలశంకర రావు, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, ఏపీఓ రమాదేవి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

పవన్ సీఎం కావాలంటూ అమ్మవారికి సారె

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): రానున్న ఎన్నికల్లో జనసేన ఘనవిజయం సాధించి ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దిన్ (ఐజా) ఆధ్వర్యంలో జనసైనికులతో భారీ పాదయాత్ర జరిగింది. భవానిపురంలోని గాలిబ్ షాహీద్ దర్గాలో చాదర్ సమర్పిం చిన అనంతరం వందలాదిమంది జనసైనికులతో గయాజుద్దీన్ పాదయాత్రగా బయ లుదేరి దుర్గమ్మ గుడికి చేరుకుని అక్కడి కామధేను అమ్మవారికి సారే సమర్పించారు. జనసేన నాయకులు రావి సౌజన్య,అబ్దుల్ మన్నాన్, షేక్ బాషా, ఈశ్వర్, పెద్ద సంఖ్యలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి వచ్చేలోపు ఇల్లు దోచేశారు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఇంటి తలుపులు పగలకొట్టి దొరికిందాంత దోచుకెళ్లారు దుండగులు. ఈ ఘటన శుక్రవారం విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కృష్ణలంకకు చెందిన సూర్యనారాయణ మూర్తి తన భార్యతో కలిసి ఉదయం 11గంటలకు ఆస్పత్రికి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటి రాగానే తలుపులు పగలకొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో సామగ్రి చిందరవందరగా పడివున్నాయి. బీరువాలో ఉండాల్సిన విలువైన 120గ్రాముల బంగారం, రూ.3.5లక్షల నగదు గుర్తుతెలియని దుండగులు దోచుకున్నారు. సమాచారం అందున్న సౌత్ ఏసీపీ డాక్టర్ రవి కిరణ్, కృష్ణలంక సీఐ దుర్గారావు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, YENEGALLA SRI TEJA, S/o Yenigalla Prasada Rao, D.No. 52-1/3-7, Veternary Colony, Ring Road, Vijayawada-520008, NTR District, A.P. I, have changed my name from YENEGALLA SRI TEJA (old name) to **YENIGALLA SRI TEJA (new name).** Hereafter my Name is known as **YENIGALLA SRI TEJA**

CHANGE OF NAME

I, LAXMIKANT AGARWAL (Old name), **S/o. HARI KISHAN AGARWAL,** D.No. 15-102, R/o.Flot No:1H, Gollapudi daimonds, Opp :Andhrahospital Vijaya wada Rural, NTR Dist. 521225 have changed my name to **LAKSHMI KANTH AGARWAL** (New name) Hence-forth, I will be Called & Know as **LAKSHMI KANTH AGARWAL .**